
వివరాలు మెయిన్‌లో

సాగర్ సందర్శించిన అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 17 జనవరి, 2025 | పేజీలు : 6

# పకడ్బందీగా రైతుభరోసా సర్వే

## సర్వేను పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రైతు భరోసా కోసం చేపడుతున్న భూముల సర్వేను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యం కాని భూములను, గతంలో వ్యవసాయ యోగ్యంగా ఉండి, తర్వాత వెంచర్లుగా మారిన భూములను, వ్యవసాయ యోగ్యంలో లేని భూములను గుర్తించి పారదర్శకంగా సర్వేను నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం తహశీల్దార్ జలజకుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వే రిపోర్టులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.



## రైతుల భూముల పరిశీలన





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలంలోని ఆలగడప, అన్నారం గ్రామాల్లో రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందే రైతుల భూములను సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలగడప గ్రామపంచాయతీ పరిధిలోని వ్యవసాయేతర భూములను గుర్తించగా వాటికి లబ్ధికలుగకుండా తొలగించాలని ఆదేశించారు. పకడ్బందీగా పరిశీలన చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎన్.హరిబాబు ఉన్నారు.

## లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలి : అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** జనవరి 26 నుండి చేపట్టబోయే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ తహశీల్ధార్ కార్యాలయంలో రైతుభరోసా,ఇందిరమ్మ ఆత్మీయ ఇండ్లు,నూతన రేషన్‌కార్డుల మంజూరు పథకాలపై హుజూర్‌నగర్ ఆర్‌డిఓ శ్రీనివాసులు తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డులు లబ్ధిదారుల గుర్తింపుని క్షేత్రస్థాయి పర్యటనలో అర్బన్‌లో మున్సిపల్ కమీషనర్,రూరల్‌లో లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని సూచించారు. అంతకుముందు హుజూర్‌నగర్ మండలంలోని అమరవరం జరిగిన సేద్యం చేయని భూముల సర్వేని అదనపు కలెక్టర్ పి.రాంబాబు పరిశీలించారు. సాగు చేయని భూముల గుర్తింపు విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా సర్వేని చేపట్టాలని ఏమైనా అనుమానాలు ఉంటే పై అదికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. సాగు చేయని భూములని గుర్తించి అట్టి పట్టాదారులను రైతు భరోసా పథకంకు అనర్హులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అదికారి రాజేశ్వర్,తహశీల్ధార్ ఎమ్.నాగార్జున్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిడిఒ కార్యాలయ సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డి,మండల వ్యవసాయ అధికారిణి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం




**ప్రజాపక్షం/సూర్యాపేట:** రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం రాష్ట్ర మహాసభలో ప్రణాళికలు రూపొందించి పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగులు రోజుల పాటు జరిగే రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఉద్యమాలను రూపొందించనున్నట్లు తెలిపారు. కేంద్రంలో అధఇకారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. రైతుల పోరాట ఫలితంగా పంటలకు మద్దతు ధర ఇస్తామని ప్రకటించిన ప్రధాని మోదీ నేటి వరకు అమలు చేయకుండా మాట తప్పారన్నారు. కార్మికుల హక్కులను హరించేలా తీసుకవచ్చిన నాలుగు లెబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా రూ. 15వేలు ఇస్తామని చెప్పి నేడు రూ. 12వేలు ప్రకటించడం సరైంది కాదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా భూమిలేని ప్రతి కుటుంబానికి రూ. 12వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మీ, శేఖర్, గోవింద్, జ్యోతి, రజిత, నర్సయ్య, సైదమ్మ, సాయికుమార్, నాగమణి పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులకు అండగా ఉంటాం

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలను, క్రీడాకారులకు అండగా ఉంటుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య లు అన్నారు. గురువారం నల్లగొండ మండలం చిన్న సూరారం గ్రామంలో కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కె.వి.ఆర్ కప్ కబడ్డీ టోర్నమెంట్2025 పోటీల ముగింపు సందర్భంగా వారు ముఖ్య అతిథిగా పాల్గొని కబడ్డీ విజేతల కు షీల్డ్ ,నగదు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్పూర్తిని చాటాలన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కబడ్డీ పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు.కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించినందుకు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్ ని అభినందించారు.





## గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

**ప్రజాపక్షం/చండూరుః** మండల పరిధిలోని తుమ్మల పల్లిలో ఉన్న సావిత్రిబాయి పూలే గ్రంథాలయానికి డాక్టర్ మేక ఉమారెడ్డి రచించిన తెలంగాణ చరిత్ర సంస్కృతి ,నల్లగొండ జిల్లా జానపద గేయాల సమగ్ర పరిశీలన పుస్తకాలు 12ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగాల కోసం పోటీ పడే నిరుద్యోగులు , విద్యార్థులు గ్రంథాలలో లభించే పుస్తకాల ద్వార మంచి జ్ఞానాన్ని పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేక ఉమారెడ్డి, బి. యాదయ్య , కురుపాటి శివకోటి , రాజ్ కుమార్ , హేమంత్ , కార్తీక్ , శ్రీకాంత్ , ప్రశాంత్ , వెంకటేశ్ ,సత్యనారాయణచారి, గుండ్రెడ్డి రామలింగారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదన తగదు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో ఉద్యోగ, ఉపా ధ్యాయుల పదవీ విరమణ వయస్సు పెంపు ప్రతిపాద నను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని బంజారా ఉద్యో గుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశ రథ్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఇప్పటికే 58 ఏండ్లు ఉన్న ఉద్యోగ, ఉపా ధ్యాయుల పదవీ విరమణ వయస్సు 61 ఏండ్లకు గత ప్రభుత్వం పెంచిందని, మరోమారు 2 నుంచి 4 సంవ త్సరాలు పెంచాలనే ప్రతిపాదన చేయడం సరికాద న్నారు. వయస్సు పెంపు విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం చేస్తుందని అను కోవడం లేదని అధికారులు ప్రతిపాదించిన అట్టి నిర్ణ యాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. సమావే శంలో నాగేశ్వర్‌రావు, తుకరాం, మాత్రు, తిరుపతి తది తరులు పాల్గొన్నారు.

## చీదెళ్ళ పిఎసిఎస్ డైరెక్టర్ క్రిష్ణ గౌడ్ మృతి

**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** మండలం లోని గాజుల మల్కాపురం గ్రామానికి చెందిన చీదేళ్ళ పిఎసిఎస్ డైరెక్టర్ మామిడి క్రిష్ణ గౌడ్ గురువారం మృతి చెందారు. ఆయన మృతదేహంపై ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర నాయకులు, సూర్యాపేట పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, మాజీ జెడ్‌పిటిసి పిన్నెని కోటేశ్వర్ రావులతో పాటు పలువు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిఎసిఎస్ పాలక వర్గం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలి

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపల్ పరిధి లోని ఫోటో అండ్ వీడియో గ్రాపర్స్ అసోసియేషన్ కు చండూరు లో నూతన భవనం నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని కొరుతూ గురువారం ఆ సంఘం అసోసియేషన్ నేతలు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, మున్సిపల్ కమీషనర్ ఆలీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్ర మంలో ఫోటో ఆండ్ వీడియో గ్రాఫర్స్ ఆసోసియేషన్ అధ్యక్షుడు కొత్త అంజిబాబు, ప్రధాన కార్యదర్శి వర్కాల కిరణ్ , తుమ్మల ఆంజనేయులు ,నల్ల స్వామి, ఇడికోజు వెంకటాచారి, దాసరి కోటి, మాద




గోని రమేష్ గౌడ్, తిరుమణి శ్రీశైలం , తిరుమల చారి, ఇరిగి రామకృష్ణ ,చెనగాని వెంకన్న,సురేష్ ,మర్ల రమేష్ , ఆడెపు మహేష్ ,శివ, సిద్ధు, నాగేంద్ర ,సాయి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు: ఎస్ఐ




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ పార్కు చౌరస్తాలో రోడ్డు భద్రత మాసోత్స వాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీటు బెల్టును తప్పకుండా పెట్టుకోవాలన్నారు. ప్రతి వాహ నదారులు రోడ్డు భద్ర నియామాలను పాటించాల న్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇచ్చి రోడ్లపై పంపిస్తే బారీ జరిమానా విధిస్తామన్నారు. మద్యం సేవించి వాహనలు నడిపినట్లు కేసులు పున రావృతమైతే వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, వాహన దారులు ఉన్నారు.

## జాతీయ క్రీడాకారుడి అంత్యక్రియలు పూర్తి

**ప్రజాపక్షం/నందికొండ :** గత 14 రాత్రి హత్యకు గురై మృతి చెందిన జాతీయ బాస్కెట్ బాల్ క్రీడాకా రుడు షేక్ నాగూర్ భాష (21) అంత్యక్రియలు నంది కొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్ కాలనీ లోని ముస్లిం స్మశాన వాటికలో పూర్తయ్యాయి. నాగూర్ భాష నివాసం నుంచి అంతిమయాత్ర మొద లైంది.ఈ సందర్భంగా పలువురుప్రముఖ క్రీడాకారు లతో పాటు నాగూర్ భాషను అభిమానించే మిత్రు లు, అభిమానులు తరలివచ్చి నివాళులర్పించారు. కత్తిపోటు బలంగా చిన్న ప్రేగులు,కిడ్నీలకు తాకి శరీ రంలో అంతర్గతంగా రక్తస్రావం జరగడంతో మృతి చెందినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైందని మృతుని బంధువులు తెలిపారు. మృతిని తండ్రి కొద్ది రోజుల క్రితం మరణించడంతో కుటుంబ భారం మొత్తం ఇతని మీద పడింది ఇతని మీద ఆధారపడ్డ అతని తల్లి, సోదరి రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి.



**పోలీస్ స్టేషన్ వద్ద మృతిని బంధువుల ఆందోళన:** తమకు న్యాయం చేయాలంటూ బుధవారం రాత్రి పోలీస్ స్టేషన్ వద్ద మృతుని బంధువులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మృతుని పోస్టుమార్టం పూర్తయిన అనంతరం అంబులెన్స్ లో మృతదేహాన్ని తరలిస్తూ ఉండగా మృతుని బంధువులు రాస్తారోకో చేయాలనే ఉద్దేశంతో మృతదేహంతో ఉన్న అంబు లెన్స్ ను రోడ్డుపైన ఆపేసి పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. వారు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకోకు చేయడంతో దీనితో వాహన రాకపోక లకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీనితో పోలీసు లు రంగంలోకి దిగి తమకు న్యాయం జరిగే విధంగా చేస్తామని నచ్చ చెప్పడంతో ఆందోళన విరమించారు.

## ఆదర్శ రాజకీయాలకు ప్రతిరూపం సుందరయ్య

**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి రాజ కీయాలకు చుక్కాని లాంటిదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మి నేని వీరభద్రం అన్నారు. గురు వారం మండలంలోని శోభనా ద్రిపురం గ్రామంలో సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో సుంద రయ్య విగ్రహావిష్కరణ, కొండ కింది శ్రీనివాస్‌రెడ్డి స్మారక భవనం ప్రారంభోత్సవం సంద



ర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సీపీఎం కార్యకర్తలు భారీ ర్యాలి నిర్వహించి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు జిల్లా నాయ కత్వానికి స్వాగతం పలికారు. కళాకారుల ఆటపాట లతో ఉత్సాహపూరితంగా ప్రారంభమైన సభలో తమ్మినేని మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం, స్వచ్ఛమైన కమ్యూ నిస్టు విలువులను ఆచరించి భవిష్యత్ తరాలకు అందించారన్నారు. గత కాలం నుంచి కమ్యూనిస్టు ఉద్యమాలకు పోరాట కేంద్రంగా శోభనాద్రిపురం ఉందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, కొండమడుగు నరసింహా, బట్టుపల్లి అనురాధా, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు,కల్లూరి మల్లేశం, బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ పబ్బతి లింగయ్య పాల్గొన్నారు.



## రైతు భరోసా సర్వే

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికలో భాగంగా గురువారం మండలంలోని జప్తివీరప్పగూడెం, ఆలగ డప, హైదలాపురం, తడకమళ్ల తక్కెళ్లపాడు, గూడూరు, కిష్టా పురం, నందిపాడు గ్రామాల్లో సాగు భూమి వివరాలు సేకరిం చారు. సాగుకు యోగ్యం కాని భూముల వివరాలు రెవెన్యూశాఖ, వ్యవసాయాధికారులతో ఐదు బృందాలుగా ఏర్పడి రైతు భరోసా సర్వే నిర్వహించారు. సర్వేలో తహసీల్దార్ హరిబాబు, ఏవో సైదా నాయక్, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, ఏఈవోలు షఫి, రమ్య, ఆఫ్రీన్, గోపి, రమేష్, మృదుల పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియామకమైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్‌ను కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, 20వ వార్డు ఇన్‌ఛార్జి కాంపాటి శ్రీను ఆధ్వర్యంలో గురువారం బంజారకాలనీలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా షేక్ బషీర్ మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ పదవితో అన్ని వర్గాల ప్రజలకు, పేదలకు శక్తివంచన లేకుం డా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు బషీర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుముల లక్ష్మి నారాయణ, కాంపాటి పుల్లయ్య, ముస్తాఫా, దేగల విజయ్, రమేష్, నారాయణ, శివ పాల్గొన్నారు.

## అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ప్రారంభం



**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీ పరిధిలో గురు వారం అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్‌ను ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివా సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న చండూరు పట్టణంలో ఆయుర్వేద పంచ కర్మ సెంటర్ ఏర్పాటు కావడం సంతోషదాయకం అని అన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. క్లినిక్ నిర్వహకులు డాక్టర్ మద్దెల లఖన్ ,ఆశా కిరణ్ లు మాట్లా డుతూ ప్రజలకు ఆయుర్వేద చికిత్సపై నమ్మకం కల్పించాలనే ఉద్దే శంతో ఈ క్లినిక్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ క్లినిక్ నందు వెన్ను నొప్పి ,మెడ నొప్పి,చర్మ వ్యాధులు ,మధేమేహ వ్యాధులకు చికిత్స పంచకర్మ ప్రక్రియ ద్వార చికిత్స అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పన్నాల లింగయ్య , కర్నాటి లక్ష్మ య్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/నూతనకల్:** అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన వారికి సిఎం సహాయ నిధి వరంలాంటి దని కాంగ్రెస్ జిల్లా కార్య దర్శి గుగులోతు క్రిష్ణ



నాయక్ అన్నారు. గురువారం మండలంలోని బక్కహేమ్లాతండ గ్రాపంచాయతీలో పలువురు లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కు లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ధరావత్ రమాదేవికి రూ. 60వేల చెక్కు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఎస్టిసెల్ అధ్యక్షులు మూడ్ శంకర్ నాయక్, మాజీ సభ్యురాలు నేనావత్ సైది పాల్గొన్నారు.



## మానుకోట సదస్సును విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/నందికొండ:** ఉద్యమకారుల రాష్ట్రఅధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈనెల 19న మానుకోటలో జరిగే ఉద్యమకారుల భారీ సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జానకిరెడ్డి తెలిపారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మానుకోట ఉద్యమకారులను ఘనంగా సన్మానించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులందరు పాల్గొని ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలని ఆమె కోరారు. మున్సిపాల్ బిఆర్ఎస్ కౌన్సిలర్ హీరేకా రమేష్ జి,కందగట్ల వీరయ్య, దేశ్య నాయక్,కొండలు, వెంకోజీ, మధు,చంద్రమౌళి పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌ను సందర్శన



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌ను గురువారం బిఆర్ఎస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా రైతులు మార్కెట్‌కు తీసుకవచ్చిన ధాన్యాన్ని వ్యాపారులు కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కోఆర్డినేటర్ సంకేపల్లి నరోత్తంరెడ్డి, మైనార్టీ విభాగం అధ్యక్షులు షఖిల్ పాషా, నాయకులు సురేందర్, కాశీం, భూక్యా యాకోబు నాయక్, బాబు, రమేష్, మధు పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మార్గంలో నడిపించేది గురువులే

**ప్రజాపక్షం/మోటకొండూర్:** విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంలో గురువులే కీలకం అని సీనియర్ విద్యార్థులు భూరెడ్డి చిత్తరంజన్ రెడ్డి, మంత్రి మధులు అన్నారు. వారు తేర్యాల యుపిఎస్ 200304లో 7వ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని, విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసి అప్పటి గురువులను ఘనంగా సత్కరించారు. అప్పటి గురువులు బోడిగే సోమయ్య, వంచ కొండల్ రెడ్డి సామ అనిత, తోగిటి ఈశ్వరీ లను శాలువాలతో, పూల బోకే లతో సన్మానం చేసి అప్పటి జ్ఞాపకాలను నేమరేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాజ శ్రీను, నల్ల మల్లేష్, పడకంటి వెంకటాచారి, మోటే రాజు, మోటే, గణేష్, దొంతిరి నందీశ్వర్ రెడ్డి, చిరంజీవి, మౌసిన, విజయ, కల్పన, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.




## జాతర ప్రాముఖ్యతను కాపాడేలా కృషి

**ప్రజాపక్షం/చివ్వెంల:** శ్రీ లింగమంతుల(పెద్దగట్టు) స్వామి జాతర ప్రాముఖ్యతను కాపాడేలా పాలక మండలి కృషి చేయాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దురాజ్‌పల్లి శ్రీ లింగమంతులస్వామి ఆలయ పాలక మండలి సభ్యుల ప్రమాణస్వీకారంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జాతరకు ఐదు రాష్ట్రాల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉందని వారందరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలక మండలి అన్ని రకాల ఏర్పాట్లను చేయాలన్నారు. ఈ కమిటీ జాతర కోసం ఏర్పాటు కాలేదని ఆలయాన్ని అభివృద్ధి చేసే పూర్తి స్థాయి కమిటీ అని అన్నారు. ప్రతి పౌర్ణమికి ఆలయానికి వచ్చే భక్తులకు వసతులు కల్పించేలా కృషి చేస్తామన్నారు. శ్రీ లింగమంతుల స్వామి జాతరను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన



ఘతన మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డికే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెద్దగట్టుకు నిధులు మంజూరు అయిన నేడు నిధులు లేకుండా జీరో బ్యాలెన్స్ ఉండడం దురదృష్టకరమన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కుశలయ్య, కాంగ్రెస్ నాయకులు యాదవ సంఘం నాయకులు ఉన్నారు.

## రైతులకు ఎస్ఆర్ఎస్‌పి నీరు అందించాలి



**ప్రజాపక్షం/నూతనకల్:** ఎస్ఆర్ఎస్‌పి నుండి సాగు నీరు విడుదల చేసి కాల్వ ద్వారా రైతులకు సాగునీరు అందించాలని బిఆర్ఎస్ మండల నాయకులు గాడుదుల రజితలింగరాజు యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని ఎర్రపహాడ్ గ్రామ సమీపంలో ఎస్ఆర్ ఎస్‌పి 69 డిపిఎం కాలువలో రైతులకో కలిసి కాల్వలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కాలని హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండు పంటలకు సాగు నీరు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వెంటనే తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ స్పందించి ఎస్ఆర్ఎస్‌పి కాల్వలకు నీరు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, శీలం నారాయణ, కొమ్మనబోయిన అనిల్, గౌడిచర్ల లింగయ్య, దంతాల రామస్వామి, రైతులు మల్లయ్య, వెంకన్న, భిక్షం, అశోక్, శ్రీను పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న రవికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గత రెండు నెలలుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్న ఐదు రోజుల్లో తండ్రి అకాల మరణం,దానికి తోడు కడుపులో ఇన్ఫెక్షన్ తో పట్టణంలోని సంకల్ప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాఆర్‌టివి ఫోక్ సాంగ్ యూట్యూబ్ ఛానల్ రవిని గురువారం చాకలి ఐలమ్మ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ ఐతరాజు లక్ష్మణ్,అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వారు అక్కడికి చేరుకొని పండ్లు,ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ ఐతరాజు లక్ష్మణ్ మాట్లాడుతూ రవి ఆరోగ్యంగా ఉన్న సమయంలో ఇలాంటి ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొని స్వచ్ఛంద కార్యక్రమాలను తన వీడియో ద్వారా కవర్ చేశారన్నారు.అలాగే తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ఎంతోమందికి తను నటించిన ఫోక్ సాంగ్స్‌ని అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో



అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సురకారపు యాదగిరి గౌడ్,కంచర్ల రఘురాం రెడ్డి,పాలకూరి నరసింహ గౌడ్,దోనాల లింగారెడ్డి,కట్టెబోయిన సంజీవ యాదవ్, అయితగోని ప్రసాద్,తుపాకుల ప్రవీణ్, తుమ్మలపల్లి మహేష్,రజక సంఘం నాయకులు యలిజాల శంకర్,నడిగోటి నాగరాజు కురుమ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి




**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** మహిళలు రంగవల్లిల నైపుణ్యమే కాకుండా రాజకీయ చైతన్యం పెంచుకోవాలని మాజీ సర్పంచ్ సురిగి మణెమ్మ రమేష్ ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి లు పిలుపునిచ్చారు.సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం నల్లగొండ మండలం లోని చందనపల్లి గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీ లు నిర్వహించి అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కాలినడక నుండి ఇప్పుడు విమానం నడిపే వరకు మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ చందనపల్లి గ్రామానికి చెత్త డంపింగ్ యార్డ్ శాపంగా మారిందని దోమలతో ఈగలతో కుక్కలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. జగిని టెక్స్టైల్స్ ద్వారా మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూరిగే రమేష్ మాజీ ఎంపీటీసీ రూపని వెంకటమ్మ,మాజీ వార్డ్ నెంబర్లు కొరదాల లింగయ్య ,పాలడుగు శంకర్, తంతేనపల్లి సైద మ్మ,కాశీ మల్ల విజయ్ ,కోడదల మని, సాయి, గాదరి గంగుల,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## పాలక మండలి ప్రమాణస్వీకారం

**ప్రజాపక్షం/చివ్వెంల:** మండలంలోని దురాజ్‌పల్లి శ్రీశ్రీశ్రీ లింగ మంతులస్వామి దేవాలయ పూర్తి స్థాయి పాలక మండలి సభ్యులు గురువారం ప్రమాణస్వీకారం చేశారు. పాలకమండలి చైర్మన్‌గా పోలేబోయిన నర్సయ్య యాదవ్, కుర్ర సైదులు, వీరబోయిన సైదులు, సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్య, పోలేబోయిన నరేష్ పిల్లైలచే నల్లగొండ జిల్లా ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ బి సుమతి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, ఆలయ ఈఓ కుషలయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దరఖాస్తుదారుల జాబితాలపై విచారణ



**ప్రజాపక్షం/నూతనకల్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ వంటి సంక్షేమ పథకాలపై దరఖాస్తు చేసుకొని అందించిన జాబితాలపై అధికారులు గురువారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి బాలు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పొందడానికి అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలు విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 21 నుండి 24 వరకు జరిగే గ్రామ సభల్లో ప్రదర్శించిన అనంతరం ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సునీత, తహసీల్దార్ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి మురళి బాబు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు సంక్షేమ పథకాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కె నరసింహారావు మాట్లాడుతూ పై పథకాల కోసం సర్వే చేసేందుకు ప్రజల వద్దకు వచ్చే సర్వే బృందాలకు ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలో సర్వే నిర్వహించేందుకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి హరిప్రసాద్, నయాబ్ తహసీల్దార్ కె జాన్ మహ్మద్, వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రావు, మండల సర్వేయర్ అలెన్ జోసఫ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్లు అప్పగింత



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** వివిధ పనుల నిమిత్తం కొండమల్లేపల్లికి వచ్చి సెల్ ఫోన్‌లను పోగొట్టుకున్న బాధితులకు, వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాటిని గుర్తించి తిరిగి వారికి గురువారం ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి పోలీస్ స్టేషన్‌లో సెల్ ఫోన్లను అప్పగించారు. సిఈఐఆర్ అనే యాప్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్లను గుర్తించి, రికవరి చేసి బాధితులకు అప్పగిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ భాస్కర్, హేమునాయక్ పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ పునాది లాంటిది




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** యువజన కాంగ్రెస్ లో మంచి వక్త అయితే కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. అఖిల భారత యువజన కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం సీజన్5 కి సంబంధించిన పోస్టర్లను గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గుమ్ముల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదిగేందుకు యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నిర్వహిస్తున్న యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం యువతకు రాజకీయం, సామాజిక సమస్యలు, దేశ అభివృద్ధిపై చర్చించే ప్రత్యేక వేదికగా రూపొందించబడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు తిరుగుడు రవి యాదవ్, షేక్ జహంగీర్ బాబా, జాల మణికంఠ స్వామి,వల్కి దిలీప్, అబ్బనబోయిన రాము యాదవ్, ఏనుగు రఘు మారెడ్డి, కిన్నెర హరికృష్ణ,మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి,గాలి నాగరాజు, ఎండి అజారుద్దీన్,మంచి కంటి సిద్ధార్థ, కట్టంగూరు ఆనంద్, దాసరి విజయ్‌లు పాల్గొన్నారు.

## వైద్యులు సమయ పాలన పాటించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దేవరకొండ డివిజన్‌లోని 11పిహెచ్‌సిల వైద్యాధికారులతో, ఎంఎల్‌హెచ్‌పిఎస్, సూపర్‌వైజర్లకు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఇండికేటర్, ఎంసిహెచ్, ఆర్‌బి, ఎన్‌టిఈపి, ఎన్‌సిడి, సిడిఆర్‌లకు రివ్యూ నిర్వహించి సూచనలు చేశారు. వైద్యాధికారులు ఓపి సమయంను ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కచ్చితంగా నిర్వహించాలని అన్నారు. ఫీల్డ్ స్టాఫ్ కూడా సాయంత్రం 4 గంటల వరకు ఫీల్డ్ లోనే ఉండాలని హెచ్చరించారు. సమయ పాలన పాటించని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ సమావేశంలో దేవరకొండ డిప్యూటి డిఎంహెచ్‌వో కేస రవి, కృష్ణకుమారి, అరుంధతి, డిఐవో పద్మజ, స్థానిక వైద్యాధికారి డా. ఉషారాణి, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## 42శాతం బిసి వాటా ప్రకటించాకే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలి




**ప్రజాపక్షం/మర్రిగూడెం :** కులగణన లెక్కలు తేల్చి, 42 శాతం బిసి వాటాను తేల్చాకే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని, లేకుంటే రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని బిసి రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు డా. అవ్వారు వేణు కుమార్ తెలిపారు. మునుగోడు నియోజకవర్గం, మర్రిగూడెం మండల కేంద్రంలో బిసిల 42 శాతం రాజకీయ వాటా కోసం బిసి నాయకుల మధ్య కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీసీలకు తమ వాటా దక్కటం లేదని ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ 42 వాటాను దక్కించుకోవడం బిసిల హక్కు అని అన్నారు. ఆయా పంచాయతీలలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పిటిసిలుగా జనరల్ స్థానాలలో బీసీలు నిలబడి మునుగోడు నియోజకవర్గంలో అత్యధిక శాతం బిసిలు గెలిచే విధంగా త్వరలో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిసిలు రాజ్యాధికారాన్ని పొందడమే మా ముందున్న లక్ష్యంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన లెక్కలు బహిర్గతం చేయకుండా ఎన్నికలకు పోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, ఆమరణ నిరాహార దీక్షలు, సైకిల్ యాత్రలు, పాదయాత్రలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోబిసి రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్, సదస్సు కోఆర్డినేటర్, ఓబిసి పొలిటికల్ జేఏసీ కో కన్వీనర్ ఎస్బిఎన్ చారి, స్థానిక బిసి నాయకులు ఆకుల రఘుమయ్య,మాధగోని శ్రీనివాస్ గౌడ్, కొంపెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా కే బోల్ సీజన్ -5 పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/దేవరకొండ:** నల్లగొండ జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి అధ్యక్షతన జాతీయ యువజన కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా గురువారం తలపెట్టిన యంగ్ ఇండియా కే బోల్ సీజన్5 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలకు చేరేవిధంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, రాష్ట్రంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం ద్వారా యువతలోని నైపుణ్యాలను వెలికితీసి వారి ప్రతిభను గుర్తించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, మండల అధ్యక్షులు రాజు, నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు నీలం ఆంజనేయులు, డిండి మండల ఉపాధ్యక్షులు రాంరెడ్డిలు పాల్గొన్నారు.

## పెద్ద ఈశ్వరయ్యను పరామర్శించిన ఎంఎల్ఎ బాలునాయక్



**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండల పరిధిలోని గాగిళ్ళపూరం గ్రామానికి చెందిన మాసారం పెద్ద ఈశ్వరయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని గురువారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ గాంధీ ఆసుపత్రికి చేరుకొని పెద్ద ఈశ్వరయ్యను పరామర్శించి,వైద్యులను ఈశ్వరయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు బద్యనాయక్, మాజీ ఎంపిపి గోవింద్‌యాదవ్, మాజీ ఎంపిటిసి రజిత రామకృష్ణారెడ్డి, నక్క ఎల్లయ్య, కుటుంబ సభ్యులు ఉన్నారు.



## పొరపాట్లకు తావివ్వొద్దు

**ప్రజాపక్షం /మర్రిగూడ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యం కాని భూముల పరిశీలనను పక్కగా చేయాలని చండూర్ ఆర్‌డిఓ శ్రీదేవి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె రైతు భరోసా సర్వే లో భాగంగా నాలుగు గ్రామాల శివన్నగూడెం, లెంకలపల్లి,మర్రిగూడ,యెరగండ్లపల్లి గ్రామాల నందు రెవెన్యూ ,వ్యవసాయ అధికార సిబ్బంది. క్షేత్రసాయి పరిశీలించారు.రైతు భరోసా పథకం కింద భూభారతి ద్వారా డౌన్లోడ్ చేసుకున్న భూముల వివరాలు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాటిస్తున్న నియమ, నిబంధనలను ఆమె వ్యవసాయ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంతేకాక భూభారతిలోని జాబితా ద్వారా గ్రామంలో గుర్తించిన వ్యవసాయేతర భూములైన నాలా లేఔట్లు, ఫ్యాక్టరీలు, ఇండ్లు, మైనింగ్, రాళ్ల రప్పలు, కొండలు, గుట్టలు ఉన్న భూములు, తదితర భూముల వివరాలను నమోదు చేస్తున్నది లేనిది పరిశీలించారు .ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఈ బాధ్యత మండల స్థాయిలో వ్యవసాయ , రెవిన్యూ అధికారులపై ఆధారపడి ఉందని ,వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాను మరోసారి పరిశీలించి పక్కగా జాబితా రూపొందించాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో మండల్ స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్ తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిచ్యనాయక్ మృతి పార్టీకి తీరనిలోటు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల పరిధిలోని గౌరికుంట తండాకు చెందిన రమావత్ బిచ్యనాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గౌరికుంట తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు రమావత్ బిచ్యనాయక్ గురువారం తెల్లవారుజామున మరణించాడు. విషయం తెలుసుకున్న డా. వేణుధర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి గౌరికుంట తండాకు వెళ్లి బిచ్యనాయక్ పార్థివ దేహానికి పూలమాల వేసి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిని యర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్య క్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి, కోట్ల జగదీష్, బొడిగె శంకర్‌గౌడ్, రమా వత్ కృష్ణ, శివ, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ పట్టణ అధ్యక్షుడిగా ప్రభు



**ప్రజాపక్షం/దేవరకొండ:** ఎంఆర్‌పిఎస్ టిజి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య ఎంఆర్‌పిఎస్ దేవరకొండ పట్టణ అధ్యక్షుడిగా పొట్ల ప్రభుకు నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన మేడి పాపన్న,ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో ఎంఆర్‌పిఎస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇంచార్జీ సహదేవుడు, నియోజకవర్గ కన్వీనర్ యాదగిరి, అధికార ప్రతినిధి సీతయ్య, లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్**





**ప్రజాపక్షం/పెనుబల్లిః** ఇందిరా మహిళా శక్తి ద్వారా రుణాలు పొందిన ప్రతి మహిళ కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెండాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం పెనుబల్లి మండలంలోని వియం బంజర, పెనుబల్లిలో డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసుకున్న పలు కుటీర పరిశ్రమలను ఆయన ప్రారంభించారు. మండలంలో నాలుగు టైలరింగ్ షాప్ లు, కోమలీ స్వీట్ షాపు దగ్గర యంయన్ బ్యూటీ పార్లర్, రెడీమెడ్ షాపు, ఓ ఫోటో స్టూడియోను మహిళ లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టైలరింగ్ షాప్ లో కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్ స్వయంగా కుట్టు మిషన్ పై కూర్చుని బట్టలకు కుట్టు వేశారు. రుణాలు పొంది స్వయంగా ఉపాధి పొందుతున్న మహిళలను వ్యాపార లాభ నష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా వ్యాపార పరికరాలు అవసరం అయితే రుణాలను మంజూరు చేయాలని అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు లబ్ధి చేకూరేలా తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా రుణాలు మంజూరు చేస్తుందని తెలిపారు. రుణాలు పొందిన మహిళలు వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా బలపడాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గంటా ప్రతాప్, ఎంపిడిఓ అన్నపూర్ణ, ఐకేపీ ఏపియం జ్యోతి, ప్రసన్న సిసిలు పాల్గొన్నారు.

# తేలిన కూలీల లెక్క..

**20 కంటే ఎక్కువ పనిదినాలకు హాజరైంది 1.63లక్షల కుటుంబాలు**



**ప్రజాపక్షం/చింతకాని :** ఇందిర్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున అందించడీనికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది.ఆయా కుటుంబాలకు ప్రతి ఆరు నెలలకోసారి రూ.6వేలను ఖాతాల్లో జమచేయనున్నారు. లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి వారికి ఈ నెల 26వ తేదీ నుంచి పథకం వర్తింపజేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో ఉపాధిహామీ పథకం లెక్కలు తీస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా 202324 వార్షిక ఏడాదిలో 20 రోజులు,అంతకంటే ఎక్కువ పనిదినాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1.63లక్షల కుటుంబాలు హాజరైనట్లు అధికారులు తేల్చారు.

**ధరణితో పోల్చి...**

ఉపాధి కూలీల జాబ్‌కార్డులను ఇప్పటికే ఆధార్‌తో అనుసంధానం చేశారు. దీని ఆధారంగానే కూలీలకు బ్యాంకు ఖాతాల ద్వారా కూలి చెల్లిస్తున్నారు. తాజాగా జిల్లాలో 2లక్షల కుటుంబాల వివరాలను ధరణి పోర్టల్‌తో క్రాస్ చెక్ చేస్తారు.ధరణిలో భూమి లేని వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేస్తారు. భూమి ఉన్నవారిని ఇందులోంచి మినహాయిస్తారు.

**తక్కువ విస్తీర్ణం ఉంటే....**

ప్రస్తుతం జిల్లాలో చాలా కుటుంబాలకు రెండు గుంటలు అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో భూమి ఉంది. గుంట విస్తీర్ణం ఉన్నవారికి కూడా మొన్నటి వరకు రైతుబంధు కింద రూ.250 చొప్పున అంజేశారు. ఈ విధంగా పది గుంటల విస్తీర్ణం వరకు కలిగిన రైతులు ఉన్నారు. ఇలాంటి వారు నిత్యం దినసరి కూలీలుగానే పనిచేస్తున్నారు. మరికొందరు ఇతర రంగాల్లో పనిచేసుకుంటున్నారు. కొందరు ఉపాధిహామీ పనులకు వెళ్లకుండా వ్యవసాయ ,వ్యవసాయేతర కూలీలుగా పనిచేసుకుంటున్నారు. అలాంటి వారు అధికారులు రూపొందించిన ఉపాధిహామీ కూలీల వివరాల్లో కనిపించే అవకాశం లేదు. వీరికి ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందా లేదా అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది. పథకాలన్ని గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది.

**భూమి లేని నిరుపేదలందరికి రూ.12వేలు ఇవ్వాలి : పగిళ్లపల్లి ఏసు (వ్యవసాయ కార్మికసంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు)**



భూమిలేని నిరుపేద కుటుంబాలన్నింటికి రూ.12వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి ఏసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవలం ఉపాధి హామీ పనికి వెళుతున్న కుటుంబాలకు మాత్రమే రూ.12వేలు ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామాల్లో జాబ్ కార్డు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని భూమి లేని నిరుపేద కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఉపాధిహామీ అనుసంధానం చేయడం తగదన్నారు.వ్యవసాయ , వ్యవసాయేతర కూలీ పనులు చేసుకుంటూ భూమిలేని ప్రతి కుటుంబానికి ఎలాంటి షరతులు లేకుండా రూ.12 వేలు ఇవ్వాలి.

# జీళ్ళచెరువులో రేషన్ కార్డుల రీ సర్వే ప్రారంభం

**సర్వేను ప్రారంభించిన కూసుమంచి తహసీల్దార్ కరుణశ్రీ**



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలం లోని జీళ్ళచెరువు గ్రామంలో కొత్త రేషన్ కార్డులకు రీసర్వేను కూసుమంచి మండల తహసీల్దార్ కరుణ శ్రీ గురువారం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు ప్రభుత్వ పథకాలు ఈ నెల 26 నుంచి అమలు చేస్తుండగా, వాటికీ లబ్ధిదారుల ఎంపిక కోసం ఈనెల 16 నుంచి రీ సర్వే చేయాలని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి అధికారులకు ఆదేశించారు. అందులో భాగంగానే కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ ప్రారంభించారు. గ్రామంలోని లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కరుణశ్రీ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సూచనతో జిల్లా కలెక్టర్ ముజ్మలిఖాన్ ఆదేశాలు మేరకు కూసుమంచి మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ కార్డులకు లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధిదారుల లిస్ట్ ను ప్రతి గ్రామానికి ఇప్పటికే పంపించడం జరిగిందని, ఆ లిస్ట్ ను రీ సర్వే చేయాలని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు చెప్పడం జరిగిందన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి సర్వే చేస్తున్నామని తెలిపారు. రీసర్వే ప్రక్రియ చాలా పారదర్శకంగా జరుగుతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు కూడా చాలా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, బెజవాడ శ్రీకాంత్, సిబ్బంది రమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి సురేందర్ రెడ్డి మరణం యువజన ఉద్యమానికి తీరని లోటు

**-రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్**

**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఏఐవైఎఫ్ నాయకులు వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి మృతిపట్ల తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ సంతాపాన్ని తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాల పట్ల చురుకైన పాత్ర నిర్వహించేవాడని సురేందర్ రెడ్డి మరణం యువజన ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా కమ్యూనిస్టుపార్టీని విడవకుండా సమస్యల పరిష్కారం కోసం పేదలకు అండగా నిలిచేవాడని కొనియాడారు. సురేందర్‌రెడ్డి మృతికి జోహార్లు అర్పిస్తు వారి కుటుంబసభ్యులకు సంతాపసానుభూతిని తెలియజేశారు. ఆయనతోపాటు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్, పివిరావు, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బాణోత్ భరత్, స్వర్ణ రమేష్, వ్యవసాయకార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల రాంబాబు,మునిగెకోటేశ్వరరావు, సుదర్శన్, తోటపల్లి సీతారాములు నివాళులర్పించారు.

## లంకాసాగర్ పిహెచ్‌సిని పరిశీలించిన డిఎంహెచ్ఓ



**ప్రజాపక్షం/పెనుబల్లిః** మండల పరిధిలోని లంకాసాగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కళావతి తనిఖీ చేసారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, వాక్సిన్ స్టోరేజ్ రూమ్, ఇన్ పేషెంట్ వార్డు, ల్యాబ్ పరిశీలించారు. అలాగే అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డ్స్, రిజిస్టర్స్ తనిఖీ చేసి స్టాఫ్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని ఆరోగ్య సేవలు మరియు కార్యక్రమాలు రోగులకు అందేలా చూడాలని , పిహెచ్ సి అన్ని కార్యక్రమాల్లో జిల్లాలో ముందు ఉంచాలని, లంకాసాగర్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దుర్గా, సాంబశివ రెడ్డి, సిహెచ్ ఓ పూలమ్మ, పిహెచ్ఎ సుగుణ, పిహెచ్సి స్టాఫ్ సూపర్వైజర్స్ తదితరులున్నారు.

## నారపనేనిపల్లిలో ఇంటింటా అవగాహన



**ప్రజాపక్షం/వైరాః** వైరా మండలంలోని నారపనేనిపల్లి పాఠశాలను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఏసిఎల్‌బి సూచనల మేరకు జిల్లావిద్యాశాఖ అధికారి వైరా మండలంలోని నారపనేనిపల్లి గ్రామాన్ని సందర్శించి పాఠశాల వయసు కలిగిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి గ్రామంలో మన పాఠశాలలో ఆంగ్ల మాద్యమంలో విద్యాబోధన నిర్వహించుకోవడం జరుగుతుందని, మన పాఠశాలకు రావడం వలన ప్రభుత్వం కల్పించేటటువంటి సౌకర్యాలను ఉచితంగా పొందడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన జరుగుతుందని, కావున తల్లిదండ్రులందరూ కూడా తమ పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఇంకా పాఠశాల అభివృద్ధికి అలాగే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాల్సిందిగా వివరించారు. దీంతో గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించి ఆర్థికంగా నష్టపోయే బదులు గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకు పంపేందుకు సుముఖత వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు మండల విద్యాశాఖ అధికారి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## అర్హులకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/బోనకల్ః** ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సహ య కార్యదర్శి జక్కుల రామారావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబాన్ని సర్వేలో పేర్లు నమోదు కాలేదని, కేవలం వారి తల్లిదండ్రుల రేషన్‌కార్డులలో పేర్లు తొలగించుకున్న వారివే ఉన్నాయని అన్నారు. వివాహం జరిగి పేర్లు తొలగించుకున్న వారికే రేషన్‌కార్డులు సర్వే చేయడం అమానుషమని అన్నారు. వివాహం చేసుకున్న నూతన దంపతులు నేటికి ఐదేళ్లు నుండి పదేళ్లు గడుస్తున్నా నేటికి రేషన్‌కార్డులు అందలేదని ఆవేదన వక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించాలి

**- గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించిన ఎంపిడిఒ**



**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రభుత్వ పథకాల వెరిఫికేషన్ నిబద్ధతో ప్రతి ఇంటికి వెళ్లి పూర్తిస్థాయిలో సమాచారం సేకరించి నిర్ణయం తీసుకోవాలని గ్రామ పంచాయితీ కార్యదర్శులను పాల్వంచ ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం నాగారం గ్రామ పంచాయితీ పరిధిలో జరుగుతున్న రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో పరిశీలించారు. ప్రస్తుతం లబ్ధిదారుల వివరాను పరిశీలించాలని ఆయన పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో బొగ్గ నారాయణ, ఏపీవో పోరండ్ల రంగా, కార్యదర్శి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో పనిచేయాలి

**-ప్రజలకు వేగవంతంగా సేవలు అందించాలి**
**-విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
**-కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజల పట్ల సేవా దృక్పథంతో పనిచేసి వైద్య సేవల పట్ల విశ్వాసం కల్పించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం వేంసూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డ్రగ్స్ (మందులు) నిల్వల సద్వినియోగం , గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ మొదలగు అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన, రెస్పాన్స్ అయ్యేవిధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచన విధానంతో పనిచేయాలన్నారు. రోగులతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పనిచేయడం వైద్య శాఖలో చాలా అవసరమన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లు చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని ఈ దిశగా మొదటి నుండే గర్భిణీలకు అవగాహన కల్పించాలన్నారు. మందుల వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని ఎక్కడ మందుల కొరత ఉండడానికి వీలు లేదన్నారు. ల్యాబోరేటరీని పరిశీలించి ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ల్యాబోరేటరీలో పరీక్షకు కావాల్సిన పరికరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. టెలిమానస్ నిర్వహణ గురించి, ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు కలెక్టర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది పనితీరుపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని పద్ధతి మార్చుకోకపోతే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం సహించమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు సేవలు నిర్ణీత కాలంలోగా అందజేయాలని, ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేంసూరు తహసీల్దార్ ఎంఏ రాజు, వైద్యాధికారులు ఇందు, ప్రియాంక, కె. శ్రీవిద్య, ఎస్‌కె హసినా, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కాపా లోహిత జన్మదిన వేడుకలు



**నర్సింగ్ విద్యార్థినికి ఆర్థికసాయం**



**ప్రజాపక్షం/వైరా:** వైరా గ్రేట్ విజన్ క్లబ్, వైరా లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన వైరా సాయిబాబా మందిరంలో గురువారం ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, చంద్రకళ దంపతుల ఏకైక కుమార్తె డాక్టర్ కాపా లోహిత జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ చదువుతున్న అష్ణగుర్తికి చెందిన విద్యార్థిని కొమ్మోజి శ్రావణికి ఆర్థిక సాయం అందించారు. తదుపరి అనారోగ్యంతో బాధపడుతున్న మంతెన రాణికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరాలోని రెండు క్లబ్‌లు కూడా సేవ కార్యక్రమాల్లో మరుగ్గా పాల్గొంటున్నాయని అనేక మంది విద్యార్థిని, విద్యార్థులకు పై చదువుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరూ సేవా గుణాన్ని అలవరచుకోవాలని పేదలను నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. అనంతరం క్లబ్ సభ్యుల మధ్య కేక్‌లు కట్ చేసి డాక్టర్ లోహితకు సభ్యులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జివిస్టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ, కిషన్‌రాయి, చెరుకూరి శ్రీనివాసరావు, మీల్స్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్


**- 12 మంది మావోయిస్టులు మృతి**

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్‌లో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ జిల్లా పూజారకాంకేర్ మారేడుబాక తెలంగాణ ,సరిహద్దు అటవీ ప్రాంతంలో ఊసూరు పిఎస్ పరిధిలో ఈ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. అటవీ ప్రాంతంలో భద్రత బలగాలు గత నాలుగు రోజులుగా పెద్ద ఎత్తున కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. మావోయిస్టులు సంచారం ఉందనే పక్కా సమాచారం మేరకు సుక్మా, బీజాపూర్, దంతెవాడ జిల్లాల్లో సిఆర్‌పిఎఫ్, డిఆర్‌జి,కోబ్రా,ఎస్‌టిఎఫ్ సంయుక్త బలగాలతో ఆ ప్రాంతంలో కూంబింగ్ విస్తృతం చేశారు. ఒక్కసారిగా మావోయిస్టులు తారసపడటంతో ఇరు వర్గాల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నారు. సుమారు రెండు గంటలకు పైగా జరిగిన కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలంలో మృతదేహాలతో పాటు ఒక ఎస్ఎల్ఆర్ ఇతర ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాల్పుల అనంతరం అడవుల్లోనికి జారుకుంటున్న మావోయిస్టుల కోసం పెద్ద ఎత్తున గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడంతో భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. వచ్చి పోయే వారి ఆరాతీస్తున్నారు. అటవీ గ్రామాల్లో నుండి ప్రధాన రహదార్లకు చేరుకునే రోడ్లను పోలీసులు తన ఆదీనంలోనికి తీసుకున్నారు. గోదావరి పరివాహకంలో గల ఫెర్రీ పాయింట్ల నిఘా పెంచారు. మావోయిస్టుల ఛత్తీస్‌గఢ్ అడవుల్లో నుండి తెలంగాణ సరిహద్దు అటవీ ప్రాంతాల్లో తలదాచుకునే అవకాశం ఉందనే సమాచారం మేరకు అటవీ గ్రామాల్లో నిఘా వ్యవస్థను కట్టుదిట్టం చేశారు. ఇదిలా ఉండగా ఒక ప్రక్క ఎన్‌కౌంటర్లు, మరో ప్రక్క ప్రెషర్ బాంబుల దాడులతో దండకారణ్యం అట్టుడుకి పోతోంది.

## నేడు మంత్రి తుమ్మల పర్యటన

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేడు ఖమ్మం నగరంలో పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ పరిధిలో గల వెలుగుమట్ల అర్బన్ పార్కును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శిస్తారు. అనంతరం ఉదయం 10 గంటలకు మూడవ డివిజన్ బల్లేపల్లిలో గల జయనగర్ కాలనీలో సిసి డ్రైన్, సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్ :** మండల పరిధి కేపీ,జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో గురువారం దేవస్థాన కార్యనిర్వహణాధికారిని ఎన్.రజనీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పాములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**నేడు పెద్దమ్మతల్లి దేవాలయంలో టెండర్-కం-బహిరంగ వేలం...**

శ్రీ కనకదుర్గ దేవస్థానం నందు ఈ నెల 17 శుక్రవారం ఉదయం అమ్మవారికి చెందిన కొత్త కాంప్లెక్స్‌లోని షాపు నెంబర్ 04, షాపు నెంబర్ 10, రెండు ఏసీ ఫంక్షన్ హాల్స్‌ను మూడు సంవత్సరాల కాల పరిమితి లీజు/లైసెన్సు హక్కు పొందుటకు, దేవస్థానం తరపున ప్రొగు చేసిన చీరల అమ్మకం, పాత కాంప్లెక్స్‌లోని షాపు నెంబర్ 1 బొమ్మలు, బల్లలు, ఇతర వస్తువుల అమ్మకమునకు సీల్డ్ టెండర్ కంబహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిని ఎన్.రజనీకుమారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

## లొంగిపోయిన మావోయిస్టు నాయకురాలు



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ దర్భా డివిజన్ కమిటీకి చెందిన మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యురాలు కలుము పాయికి స్వచ్ఛందంగా లొంగిపోయింది. 2009 లో మావోయిస్టు పార్టీలో చేరిన ఆమె 2012లో కేర్లాపాల్ ఏరియా కమిటీ సభ్యురాలిగా పని చేసింది. అనంతరం పలు హోదాల్లో పనిచేసిన ఆమె 2020లో ఏరి యా కమిటీ సభ్యురాలుగా, మిలీషియా కమాండర్‌గా పనిచేశారు. పాయికి అనేక విధ్వంసకర సంఘటనల్లో పాల్గొన్న ఆమెపై రూ.4 లక్షల రివార్డు కూడా ఉంది. ఆరోగ్యం సహకరించక పోవడంతో పాటు నిర్బంధం పెరిగిపోవడంతో పాటు మావోయిస్టు అగ్రనేతలు తనపై చూపు తున్న వివక్షకు బాధపడి మావోయిస్టు పార్టీలో నుండి బయటకు వచ్చేందుకు నిర్ణయించుకుని జనజీవన స్రవంతిలో కలిసేందుకు స్వచ్ఛందంగా లొంగిపోయేందుకు వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

## భారీ డంప్ స్వాధీనం

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులకు చెందిన భారీ డంప్‌ను భద్రాత బలగాలు స్వాదీనం చేసుకున్నాయి. డిఆర్‌జి, బస్తర్ ఫైటర్స్ ఆధ్వర్యంలో అడవుల్లో కూంబింగ్ నిర్వహిస్తుండగా తుమ్మీవాల్ అటవీ ప్రాంతంలో నక్సల్ దాచిన డంప్‌ను బలగాలు కనుగొని స్వాదీనం చేసుకున్నాయి. ఈ డంప్‌లో 14 ఉపాకులు, 14 టిఫిన్ బాంబులు, పేలుడు పదార్థాలు, విప్లవ సాహిత్యం ఉన్నాయి. ఇదే ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న జవాన్లకు ప్రెషర్ బాంబు పేలి తీవ్రగాయాలు అయ్యాయి. గాయాలపాలైన వారిని మెరుగైన వైద్య కోసం హుటాహుటిన రాయపూర్ ఆస్పత్రికి తరలించారు.

## వ్యవసాయ యోగ్యం కానీ భూముల గుర్తింపు







**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని సాగు చేసే వ్యవసాయ భూములకు రైతు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి సరిత తాహసిల్దార్ పి.వి. రామకృష్ణ అన్నారు. జనవరి 26న మరో నాలుగు పథకాలను ప్రభుత్వం ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందని రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పథకాలు అమలు కోసం ప్రభుత్వం క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు అధికారులకు సూచనలు జారీ చేయగా జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాలతో తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించి ఆ భూములలో పరిశ్రమలు నెలకొల్పి ఉన్న వాటిని గుర్తించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో భూములను పరిశీలిస్తున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి సరిత, తాహసిల్దార్ పి.వి. రామకృష్ణ మండల వ్యవసాయ అధికారి సీతారామ రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వీరయ్య సర్వేర్లు పరిశీలించి సంబంధిత వ్యవసాయ భూములలో పరిశ్రమలు గ్రానైట్ ఫ్యాక్టరీలో విద్యుత్ స్తంభాల తయారీ ఫ్యాక్టరీ సిమెంట్ బ్రిక్స్ ఇటుక బట్టీలు గ్రానైట్ క్వారీలు మొదలగు వాటిని గుర్తించడం జరిగిందని వారు తెలిపారు. వ్యవసాయ భూములలో పరిశ్రమలు కానీ వ్యాపారాలు చేయాలంటే ప్రభుత్వ అనుమతి తీసుకొని వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకొని ప్రభుత్వ అనుమతితో పరిశ్రమలు నెలకొల్పు కోవాలని వారు సూచించారు.